తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం 29 ఏప్రిల్ 2024 | పేజీలు : 08
Follow :



# తెలంగాణ నుండి బీజేపీని బహిష్కరించాలి

## రోడ్ షోకు వేలాదిగా హాజరైన జనం

### సునీతమ్మను గెలిపించాలని విజ్ఞప్తి చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**ఎల్బీనగర్, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :**
విభజన చట్టం లోని హామీ లను కేంద్రం లోని మోడీ ప్రభుత్వం అమలు చేయనందుకు పార్లమెంట్ ఎన్నికలో తెలంగాణ లో బీజేపీ పార్టీ నీ ప్రజలు బహిష్కరించాలి అని పీసీసీ అధ్యక్షులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు.. ఆదివారం రాత్రి వనస్థలిపురం రైతు భజర్ చ్వారస్తా వద్ద పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్ కీ గౌడ్ ఆధ్వర్యంలోమల్కాజ్గిరి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి నీ గెలిపించాలి అని కోరుతూ ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతి ది సుష్మ చూవరస్తా నుండి ర్యాలీ గా విచేశారు. ఈసందర్భంగా వారు ప్రజలను ఉద్దేశించి ప్రశాంగించారు.కేంద్రం ఐటీఐఆర్ఏ ప్రాజెక్ట్ ఇవ్వలేదని. బయ్యారం ఉక్కు కర్మాగారం ఇవ్వలేదని. జాతీయ ప్రాజెక్ట్ లు ఇవ్వలేదని అన్ని గుజరాత్తు కు తీసుకెలుచున్నాడని రేవంతరెడ్డి విమరిషించారు. దేవుడు గుడిలో ఉండాలని భక్తి గుండెలో ఉండాలి అని రోడ్లు పై కాదని బీజేపీ విమర్శించారు బి ఆర్ ఎస్ కు ఓట్ వేస్తె అది బీజేపీ కీ వేసి నట్టే అన్నారు. కార్ షెడ్డు లోఉన్న కారు బయటికి రాదని దాని పార్ట్స్ ఎత్తు కెళ్ళి జామ్మేరాతభాజర్ లో అమ్మేసారని రేవంత్ పేరుకొన్నారు. ఎల్ బి నగర్ టూ హయత్ నగర్ వరకు మెట్రో విస్తరణ చేస్తాం అలాగే నాగోల్ టూ చంద్రయాణగుట్టా వరకు అక్కడి నుండి ఎయిర్ పోర్టకు మెట్రో ప్రజలకు అందుబాటులో కీ తేవడానికి కృషి చేస్తాం అన్నారు. మల్కాజ్గిరి ప్రజలు అందతో ఎంపీ గా గెలిచి నేడు సీఎం అయ్యాను వారి ఋణం తీర్చు కోలేనిది అని మా బంధువులు స్నేతులు అభి మణులు చాలా మంది ఎల్ బి నగర్ లో ఉన్నారని వారు సునీత రెడ్డి కీ వేసి గెలిపించాలి అని కోరారు.

బీఆర్ఎస్ కారు కార్ఖనాకు పోయిందని, తుక్కు కింద అమ్ముడుపోయిన ఆ కారు తిరిగి రాదని.. ఇప్పుడు ఆ కారు పార్టీ ఓనర్ కెసిఆర్ ఇప్పుడు బస్సు వేసుకొని జనాల్లో తిరుగుతూ కొంగ జపం చేస్తున్నాడని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా రోడ్ షో కార్నర్ మీటింగ్ ను ఆదివారం సాయంత్రం వనస్థలిపురం రైతు బజార్ రోడ్ లో నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ , పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ,ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హాజరయ్యారు. సందర్భంగా రేవంత్ రెడ్డి, మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చురకలు అంటించారు. తనను ఎంపీగా గెలిపించినట్లే సునీతమ్మకు కూడా ఎల్బీనగర్ ప్రజలు 30 వేల మెజారిటీ అందించాలన్నారు. తెలంగాణకు బిజెపి ఏం చేసిందని ఓట్లు వేయాలని ప్రశ్నించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వలేదని, ఐటిఐ ఆర్ కారిడార్ను చేశారని, పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వలేదని, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన 100 రోజుల లోనే మెట్రోను హయత్ నగర్ పొడిగించడం, ఎయిర్పోర్ట్ వరకు తీసుకొని వెళ్లేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం గొప్ప విషయం అన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సర్కారు అమలు చేస్తున్న అరు గ్యారెంటీలు ఈరోజు దేశానికి ఆదర్శమయ్యాయని, కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో కూడా తెలంగాణ మోడల్ ని తీసుకున్నదని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రకటించిన ఐదు న్యాయ గ్యారెంటీ పథకాలు దేశ ప్రజలను ఆకట్టుకున్నాయని, కేంద్రంలో కాంగ్రెస్



### కొండా గెలుపు కోసం

## రాజవర్ధన్ సింగ్ రాథోడ్ ప్రచారం

### బీజేపీలోకి భారీగా చేరికలు
### రాజేంద్రనగర్ సీనియర్ భారాస నాయకుల చేరికతో మరింత బలోపేతం



**హైదరాబాద్, 28 ఏప్రిల్ (జనంసాక్షి) :**
భారతీయ జనతా పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోసం పార్టీ అతిరథ నాయకులు కదిలి వస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగా కేంద్ర మంత్రి, ఒలింపిక్ విజేత రాజవర్ధన్ సింగ్ రాథోడ్ ఆయన తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని మాధాపూర్ అయ్యప్ప సోసైటీ లో నిర్వహించిన రోడ్ షోలో కేంద్రమంత్రి పాల్గొన్నారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన చేవెళ్ల ప్రాంత అభివృద్ధిపై కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఎంతో ముందు చూపు ఉందన్నారు. 2014 నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీగా తనకు తెలుసని, ఆయన ప్రతినిత్యం చేవెళ్ల ప్రాంత అభివృద్ధి కోసమే శ్రమిస్తారని రాజ వర్ధన్ సింగ్ రాథోడ్ చెప్పారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి కుటుంబం రంగారెడ్డి జిల్లాకు ఎంతో సేవ చేసిందని వారి ➤ మిగతా 2లో..

## నాన్నను గెలిపిద్దాం.. అభివృద్ధిని నడిపిద్దాం





### కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి తనయుల ప్రచారం

**రంగారెడ్డి/శంకర్ పల్లి, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :**
చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి తరఫున తన కుమార్తె పూజా ఆకాంక్ష రెడ్డి ఇస్తానా ల్యాంకో హిల్స్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికే తప్పక ఓటేస్తామన్న స్పందన వారి నుంచి రావడం సంతోషం అనిపించిందన్నారు.

**అభివృద్ధిని చూడండి : ఆర్యన్ రెడ్డి**
చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్రెడ్డి తరఫున ఆయన కుమారుడు రాజ్ ఆర్యన్రెడ్డి చేవెళ్ళ అసెంబ్లీ నియోజకవర్గం శంకర్ పల్లి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యన్రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే పేదల కు ఆరు గ్యారంటీలు వస్తాయని, హస్తం గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి చేశారు.

## నిరంతరం వైద్య సేవలు అభినందనియం

### నాగారం మున్సిపల్ కౌన్సిలర్ మాది రెడ్డి వెంకట్ రెడ్డి.




**కాప్రా, ఏప్రిల్ 28 (జనంసాక్షి) :**
నిరంతరం వైద్య సేవలు చేయడం అభినందనీయమని నాగారం మున్సిపల్ కౌన్సిలర్ మాది రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. జన విజ్ఞాన వేదిక కాప్రా, మల్కాజ్గిరి, కీసర మండల కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో 101 వ మెడికల్ క్యాంపు ను నాగారం మున్సిపల్ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదివారం చక్రిపురం ➤ మిగతా 2లో..

# బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే వృథా

- చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధి మోడీజీతోనే
- కాంగ్రెస్ కు అభ్యర్థి లేక అరువు తెచ్చుకున్నారు
- కందుకూరు మండలం నుంచి కారు దిగిన బీఆర్ఎస్ నేతలు.
- బీజేపీలో చేర్చుకున్న కేవీఆర్, అందెల శ్రీరాములు



**మహేశ్వరం, ఏప్రిల్ 28 (జనం సాక్షి)**
చేవెళ్ల పార్లమెంట్ సంపూర్ణ అభివృద్ధికి బీజేపీ సహా ప్రధాని నరేంద్ర మోడీజీ కట్టుబడి ఉన్నారని బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఇవాళ మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం రాచలూరు మాజీ సర్పంచ్ పులిగిల్ల శ్రీనివాస్ చారి, చంద్రయ్య సహా అనేక మంది బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారు.
మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు, అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం కన్వీనర్ దేవేందర్ రెడ్డి, పున్నా భిక్షపతి ఆధ్వర్యంలో కందుకూరు నాయకులు కాషాయం కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ... దేశం కోసం జరుగుతున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేస్తే... బుడిదలో పోసిన పన్నీరే అవుతుందన్నారు. ఎంపీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కనుమరుగు ఖాయమన్నారు కొండా. అనంతరం అందెల శ్రీరాములు మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏమాత్రం పోటీ కాదన్నారు. కేవీఆర్ కు భారీ మేజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు అందెల శ్రీరాములు. ఈకార్యక్రమం లో బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన ఆంజనేయులు, రవీందర్, యాదగిరి, శ్రీశైలం, నరేందర్, భిక్షపతి, జగన్నాథం సహా పలువురు నేతలు పాల్గొన్నారు.



## బీజేపీలోకి భారీగా చేరికలు

### రాజేంద్రనగర్ సీనియర్ భారాస నాయకుల చేరికతో మరింత బలోపేతం

**రాజేంద్రనగర్, 28 ఏప్రిల్ (జనంసాక్షి) :**
రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ నుండి సీనియర్ భారాస నాయకులు ప్రమోద్ రెడ్డి, శ్రీరాములు యాదవ్, జయశంకర్ యాదవ్, సర్పంచ్ కెతావత్ తుల్చ నాయక్, ఉప సర్పంచ్ పండాల అంజనేయు లు గౌడ్, వార్డ్ మెంబర్స్ లత అంజనేయులు గౌడ్, అంజనేయులు గౌడ్, రాంచందర్ కట్ట, శంకర్ నాయక్ నేనావత్, దెవేందర్ నాయక్ నేనావత్, మెఘమ్మ అంగనే, సొన మెఘవత్ తో పాటు శంషాబాద్ మండలం మదనపల్లి గ్రామం నుండి సుమారు 200 మంది కార్యకర్తలు చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. గత పదేళ్ల నరేంద్ర మోడీ పాలనలో దేశం ఎంతో ముందుకు పోయిందని ఆ అభివృద్ధిని, ఆ సంక్షేమాన్ని చూసి రాజేంద్రనగర్ సీనియర్ భారాస నాయకుల చేరారని, ఈ చేరికతో చేవెళ్లలో గేలుపు తధ్యమని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.

## గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా మాంజలి హనుమంతు



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 28( జనంసాక్షి) :**
నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ గా మాంజలి హనుమంతును ఆదివారం నియమించటం జరిగింది. శేరిలింగం పల్లి ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ చేవెళ్ల పార్లమెంటరీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి , పల్లపు సురేందర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమక్షంలో మాంజలి హనుమంతు మాట్లడుతూ కార్యకర్తలతో కలసి కాంగ్రెస్ పార్టీ ని ఎంపీ అభ్యర్థి ని గెలిపించుకుంటామని దానికి డివిజన్ కార్యకర్తల కృషి అవసరం అని వారితో కలిసి పని చేసి పార్టీకి మరింత వన్నె తెస్తామని ఈ సంధర్బంగా అయన తెలిపారు.

## చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**రాజేంద్రనగర్, (జనం సాక్షి )**
శనివారం కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు మైలార్ దేవ్ పల్లి డివిజన్ ఎన్నికల కోఆర్డినేషన్‌గా సామ ఇంద్రపాల్ రెడ్డిని నియమించినట్లు నియామక పత్రం అందజేశారు. దీంతో ఆదివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ్ తో కలిసి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం డివిజన్ నుంచి అత్యధిక ఓట్లు పోలయ్యే విధంగా 6 గ్యారంటీలు అమలును ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్లాలని ప్రణాళికలతో దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండా గెలుపు కోసం రాజవర్ధన్ సింగ్ రాథోడ్ ప్రచారం

తండ్రి, తాత చూపిన మార్గంలోనే ఆయన కూడా ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తన ప్రజల కోసం ప్రత్యేకంగా మేనిఫెస్టో రూపొందించుకున్న గొప్ప నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అని అన్నారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి 95% అటెండెన్స్ తో సహచర ఎంపీలందరికీ మార్గదర్శకంగా వ్యవహరించారని రాజ వర్ధన్ సింగ్ రాథోడ్ వివరించారు. మరోసారి ఆయనను ఎంపీగా గెలిపించడం ద్వారా చేవెళ్ల ప్రాంతం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని ఆకాంక్షించారు. గత పదేళ్ల నరేంద్రమోడీ పాలనలో దేశం ఎంతో ముందుకు పోయింద ని ఆ అభివృద్ధిని, ఆ సంక్షేమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యూపీఏ హయాంలో దేశ రక్షణ పై కాంగ్రెస్ నాయకులు శ్రద్ధ చూపలేదని రాజ వర్ధన్ సింగ్ రాథోడ్ విమర్శించారు. గత పదేళ్లలో దేశ రక్షణకు అవసరమైన ప్రతి ఆయుధాన్ని పరికరాన్ని ఆత్మనిర్భర భారత్ లో భాగంగా మనమే తయారు చేసుకున్నామని ఆయన చెప్పారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశ సంస్కృతి సాంప్రదాయాలతో పాటు గ్రామాల్లో అభివృద్ధి కనిపించిందని రాజవర్ధన్ సింగ్ రాథోడ్ తెలిపారు.

**2047 నాటికి అగ్రగామిగా భారత్ - కొండా**
దేశానికి స్వాతంత్రం సిద్ధించి 2047 నాటికి వందేళ్లు పూర్తవుతుం దని అప్పటిలోగా ప్రపంచ దేశాల్లో మన దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకే భారతీయ జనతా పార్టీ తన మేనిఫెస్టోను ప్రకటించిం దని అన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. దేశంలో ఎయిర్ పోర్టుల నుండి మొదలుకొని రహదారులు రైతు వేదికలు చివరికి గ్రామాల్లో వైకుంఠధామాల వరకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేసిన ఘనత నరేంద్ర మోడీకి మాత్రమే దక్కుతుందన్నారు. బిజెపి రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముస్లిం రిజర్వేషన్లకు మాత్రమే వ్యతిరేకమన్నారు. ముస్లిం రిజర్వేషన్ వల్ల ఓబీసీలు ఎంతో నష్టపోతున్నారని ఇది సుప్రీంకోర్టు తీర్పులకు భారత రాజ్యాం గానికి వ్యతిరేకమని ఆయన గుర్తు చేశారు. మైనారిటీలు ముస్లింల పేరు చెప్పే కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. ముస్లిం మైనార్టీలను అభివృద్ధి పథంలో నడిపించేది మాత్రం నరేంద్ర మోడీ నాయకత్వం లోని భారతీయ జనతా పార్టీ మాత్రమేనని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో శేర్లింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ బీజేపీ నాయకులు శ్రీధర్ రెడ్డి, ఆంజనేయులు, పద్మ, కవిత, పాల్గొన్నారు.

## నిరంతరం వైద్య సేవలు అభినందనీయం

చౌరస్తాలోని శ్రీ చక్రి విద్యానికేతన్ హై స్కూల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిపి, షుగర్ పేషెంట్స్ కోసం నిరంతరం జెవివి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దాదాపు 200 పేషెంట్లకు డాక్టర్ల సూచనల మేరకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విద్యాసాగర్ (హెల్త్ అడ్డా)ఎం.జయరాజ్, మనోహర్, మెడికల్ క్యాంపు ఆర్గనైజర్ జీకే రెడ్డి, జన విజ్ఞాన వేదిక నాయకులు పి. నాగరాజు, ఎం. శ్రీనివాస్, శేషు, వెంకటరమణ, వెంకట రామయ్య, నాగేశ్వరరావు, శివ శంకర్ రెడ్డి, నాగేశ్వరరావు, శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నుండి బీజేపీని బహిష్కరించాలి

అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.
రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించగానే.. రబ్బర్ చెప్పుల హరీష్ రావుకు దడ పుట్టిందని పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నానని ఆరోపించారు. మా ప్రభుత్వం పై అనవసర ఆరోపణలు, కూల్చాలని ప్రయత్నం చేస్తే.. మీ ఒంటిపై బట్టలు ఉండవని హెచ్చరించారు. పదేళ్ల కేసీఆర్ దుర్మార్గ పాలన ను ప్రజలు బొంద పెట్టారని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు బీఆర్ఎస్ బీజేపీలు కలిసి వస్తున్నాయని.. బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.పట్నం సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## సింగారంలో ఘనంగా శ్రీ మల్లన్న బోనాల



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28(జనం సాక్షి) :**
యాచారం మండల పరిధిలోని సింగారం గ్రామంలో ఆదివారం రాత్రి శ్రీ మల్లికార్జున మల్లన్న ఆలయ ప్రారంభోత్సవం పురస్క రించుకొని బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకు ల ఆధ్వర్యంలో బోనాలను స్వామివారికి సమర్పించారు. బోనాల ఉత్సవాల్లో భాగంగా డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఆలయ ప్రారంభోత్సవాలను పురస్కరించుకొని సింగారంలో పండుగ వాతావరణం నెలకొంది. బోనాల ఉత్సవాలలో భక్తులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంగా ఆకుకూరగాయలు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 28 (జనం సాక్షి ) :**
పండ్లతో పాటు చిరుధాన్యాలు ఆహారంలో అలవాటుగా చేసుకుంటూ, ప్రతిరోజు క్రమం తప్పకుండా వాకింగ్, యోగ, ప్రాణ వ్యాయామాలు చేస్తే షుగర్ బీపీ వంటి వ్యాధులు దరిచేరవని డయాబెటాలజిస్ట్ వ్యాధి నిపుణులు డాక్టర్ జయ ప్రకాష్ సాయి అన్నారు. ఆదివారం అపోలో షుగర్ క్లినిక్ ని సీఎంఆర్ ప్లాజా అల్కాపూర్ లోని రోడ్ నెంబర్ 16 లో స్థానిక మణికొండ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి, దాన్వి క్లినిక్స్ కందుల శ్రీనివాస్ రెడ్డి లు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అపోలో డాక్టర్స్ వి. దీప్తి మన్యం తదితరులు పాల్గొన్నారు.

## యాచారం సెంటర్‌లో 'ఇరానీ టీ' షాప్ ప్రారంభం



**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 28(జనంసాక్షి ):**
యాచారం సెంటర్లో ఆదివారం రాత్రి ఇరానీ టీ' షాపు ప్రారంభమైంది. నిర్వాకులు గడల శివ కుమార్, మస్కు సురేష్ ఏర్పాటుచేసిన ఇరానీ టీ షాపును దళిత మోర్చ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొప్పు భాష ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీ రుచిని అభివర్ణించారు. రూరల్ ప్రాంతంలో ఇరానీ టీ సెంటర్ సేవలు అందించడం అభినందించాల్సిన విషయమన్నారు. పట్టణ ప్రాంత రుచులను గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. టీ సెంటర్ తో స్వయంగా ఉపాధిని సంపాదించుకునే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ విజయ్ నాయక్, బొల్లంపల్లి వెంకటేష్, కందుకూరి సాయికుమార్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేనా భీమ్ భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరికలు

**మొయినాబాద్, ఏప్రిల్ 28,(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆరుగారంటీలను రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలంతా భావించి పార్టీలో చేరుతున్నారని తెలంగాణ



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేస్తుందని ప్రజల పాలన అందిస్తుందని చెప్పారు. మన చేవెళ్ళ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డినీ అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని దానికి అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలి



**శామీర్ పేట్ (జనంసాక్షి ):** బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో భాగంగా మజీద్ పూర్ గ్రామంలో డోర్ టూ డోర్ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రాగిడి రజని లక్ష్మిరెడ్డి ఎంపీపీ ఎల్లు భాయి, యూత్ అధ్యక్షులు బి నర్సింహా రెడ్డి , మాజీ సర్పంచ్ సరసం మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నందుగౌడ్, హనుమాన్ దాస్, శ్రీనివాస్ రెడ్డి, మాధవి, అజయ లక్ష్మి, శ్రీకాంత్ పాలుగోన్నారు.

## ఎంపీ అభ్యర్థి చామల మార్నింగ్ వాకర్స్‌తో చిట్‌చాట్



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28(జనం సాక్షి) :** భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఇబ్రహీం పట్నం అసెంబ్లీ సెగ్మెంట్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రముక్ టౌన్షిప్ కాలనీ పార్కులో మార్నింగ్ వాకర్స్ తో చిట్ చాట్ కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్స్ డెవోలప్ మెంట్ కార్పొరేషన్ సంస్థ ఛైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి పాల్గొన్నారు. తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రముక్ టౌన్షిప్, అభ్యుదయ నగర్ కాలనీ, అంజనాద్రి నగర్ కాలనీ, శ్రీనివాస రంగాపూర్ కాలనీ ,లక్ష్మీ నగర్ టౌన్షిప్, కె ఎస్ ఆర్ నగర్ కాలనీ మరియు సూర్య నగర్ కాలనీ లకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు వారి కాలనీలో ఉన్నటువంటి సమస్యల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి ఛామల మాట్లాడుతూ కెసిఆర్ కు చిత్తశుద్ధి లేదు లౌక్యం ఉందో లేదో కూడా నాకు తెలియదు మోడీని తిట్టినట్టు నటిస్తాడు ఇక్కడ. ఢిల్లీకి వెళ్లి కలుస్తాడు విభజన హామీల ప్రకారం రావలసిన నిధులు తీసుకొచ్చి మున్సిపాలిటీలను అభివృద్ధి చేసుకోవచ్చు. కానీ అవేమీ పట్టించుకోకుండా కాలేశ్వరం ప్రాజెక్టు కమిషన్ ల మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి మీద పెట్టలేదు . డ్రైనేజీ సమస్య తీవ్రంగా వేధిస్తుంది మున్సిపాలిటీలలో మీరందరూ నన్ను ఆశీర్వదించి ఒకసారి అవకాశం ఇవ్వండి కేంద్రం నుంచి నిధులు తెచ్చి, రాష్ట్రా ప్రభుత్వ నిధులతో పట్టణాలు ,మున్సిపాలిటీలు అభివృద్ధి చేస్తాను.

**మున్సిపాలిటీల రూపురేఖలు మారుస్తాను.**

ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కొత్త కుర్మ సోమయ్య,మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి, కౌన్సిలర్ లు మర్రి మాధవి మహేందర్ రెడ్డి,ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, హరిత యాదగిరి, కాలనీ అధ్యక్షా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనారిటీ నాయకులు

**తాండూరు ఏప్రిల్ 28(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలకు, రేవంత్ రెడ్డి పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు. ఆదివారం తాండూరు పట్టణానికి చెందిన జవీద్, చాంద్ బైతో పాటు సుమారు 50 మంది బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ హబీబ్ లాల, జడ్పీటిసి ధారసింగ్ , మైనారిటీ నాయకులు అబ్దుల్ రవూఫ్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి,పట్లోళ్ళ నర్సింహులు తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షునిగా కాళ్ళ జంగయ్య

### ఘనంగా సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28( జనంసాక్షి) :** విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షునిగా కాళ్ళ జంగయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఈ సందర్భంగా ఆదివారం ఆయనను పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి లో జంగయ్య నివాసం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాతో సన్మానించి అభినందనలు చెప్పారు. రాష్ట్రస్థాయిలో ఆయనకు పనిచేసే అవకాశాన్ని మందకృష్ణ కల్పించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వికలాంగుల హక్కుల సాధన కోసం పలు ఉద్యమాలు చేశారని ఎమ్మార్పీఎస్ నాయకులు గుర్తు చేశారు. వికలాంగులకు, మాదిగలకు జంగయ్య అందించిన సేవలను మందకృష్ణ మాదిగ గుర్తించి రాష్ట్రస్థాయిలో పనిచేసే అవకాశాన్ని ఇవ్వడం గర్వించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. అనంతరం కాళ్ళ జంగయ్య మందకృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బండిమీది కృష్ణా మాదిగ, బోడ కృష్ణ, ఏంజాల అంజయ్య, ముచ్చర్ల వెంకటరమణ, పంది సుధాకర్, ఏంజాల చందు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్కే పురం డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం

**మహేశ్వరం, ఏప్రిల్ 28 (జనం సాక్షి) :** మహేశ్వరం నియోజకవర్గం, ఆర్కే పురం డివిజన్ పరిధిలోని ద్వారక నగర్, వాసవి కాలనీ లో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచార పర్వం లో భాగంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోని వివరిస్తూ, ప్రజలతో వారికి వున్న విస్తృత పరిచయాలతో ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారాన్ని కొనసాగిస్తూ, హస్తం గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తలాటి రమేష్ నేత, యాదవ రెడ్డి, లింగా స్వామి గౌడ్, పెద్దవూర సైదులు, భూపాల్ రెడ్డి, ఎల్లయ్య, వంగాల శ్రీకాంత్ రెడ్డి, పగడాల శ్రీశైలం, గోపాల్ రెడ్డి, పాండు, సుజాత, రాజా కుమారి, చిలకరాజు సాయి కుమార్, వాసుదేవుల నగేష్, విప్లవ్, గోవింద్ మురళీ, జగదీష్‌లిబి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను సన్మానించిన షఫీయోద్దీన్



**శామీర్ పేట్ (జనం సాక్షి ):** శామీర్ పేట్ కుచెందిన కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ షఫీయోద్దీన్ ఆద్వర్యంలో మొన్ననే బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన మాజీ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అఫ్జల్ ఖాన్ తెలంగాణా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితు లైన నగారి ప్రీతమ్‌ను ఆయన నివాసం చెంగిచెర్లలో కలసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాషఫీయోద్దీన్,అఫ్జల్ ఖాన్ లు మాట్లాడుతు.. నగారి ప్రీతమ్ సేవా కార్యక్రమాలను గుర్తు చేసి, వారికి మున్ముందు ఇంకా మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో షఫీయోద్దీన్, అఫ్జల్ ఖాన్‌తో పాటు నాయకులు పత్తి కుమార్, మహ్మద్ అజ్మత్, మేడి సురేష్, నాగరాజు నందు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ విందుకు హాజరైన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**మోమిన్ పేట ఏప్రిల్ 28( జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పేట మండల కో ఆప్షన్ సభ్యుడు ఎం.డి బౌద్ధాత్ పటేల్ సోదరుని వివాహ విందు శనివారం రాత్రి హెచ్ బి ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ జిల్లా నాయకులు నవాబుపేట నరోత్తం రెడ్డి వేమారెడ్డి కోస్గి సురేందర్ ఎండి అస్లాం ఏజాజ్ పటేల్ సుభాష్ గౌడ్ నర్సింలు అబ్దుల్ సమద్ జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చీమలదరి తాజా మాజీ సర్పంచ్ నాసన్పల్లి నరసింహారెడ్డి మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు డి వెంకట్ మైపాల్ ఇబ్రహీం సీనియర్ జర్నలిస్ట్ మొహమ్మద్ ఇనాయత్ అలీ వర్తమాన నటుడు అబ్దుల్ రావుఫ్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు కాంగ్రెస్ బి ఆర్ఎస్ బిజెపి వివిధ పార్టీల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## బిజేపి యువ మోర్చ ఆధ్వర్యంలో యువ చౌపల్ కార్యక్రమం

**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 28(జనంసాక్షి) :** తుర్కాయంజాల్ బీజేవైఎంఅధ్యక్షుడు ఎలిమినేట్ నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని జిమ్ సెంటర్ లో నమో యువ చౌపల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి యువతను ఉద్దేశిస్తూ భారత దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం శక్తివంతంగా ఎదుగుతుందని, ముఖ్యంగా యువత కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు అనగా ముద్ర యోజన,స్టార్టప్, డిజిటల్ ఇండియా, యువత ఉన్నతమైన చదువు కోసం ప్రత్యేక పథకాలను చేపట్టిందని,దేశంలో బిజేపి ప్రభుత్వం వచ్చాక ఉగ్రవాదం అణిచి వేయబడిందని, అగ్నివీర్



వంటి ప్రత్యేకమైన శిక్షణ ద్వారా దేశంలోని యువకులను దేశ రక్షణలో భాగస్వామ్యం చేశారని తెలిపారు. కావున మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో యువత తమ ఓటును తప్పకుండా వినియోగించు కోవాలని కేంద్రంలోని బిజేపి సుస్థిరమైన ప్రభుత్వానికి మళ్ళీ మద్దతు పలకాలని తెలియజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

## యాచారంలో నూతన స్టీల్, సిమెంట్ షాపు ప్రారంభం

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 28(జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ స్వయం శక్తితో ఎదగాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం యాచారం మండల కేంద్రంలో ఇబ్రహీం పట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తలారి మల్లేష్ ఏర్పాటు చేసిన స్టీల్, సిమెంటు నూతన షాపును ప్రారంభోత్సవం జరిగింది. అనంతరం ఆయన ముఖ్య అతిథులుగా హాజరైన వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వయం శక్తితో ఎదిగి నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగడం అభినందనీయమని తెలిపారు. ఈ షాపు ద్వారా వినియోగదారులకు సేవలు అందించే అవకాశం మల్లేష్ కి కలిగిందని చెప్పారు. ఈ షాపు ద్వారా ఎక్కువమంది వినియోగదారులను సంపాదించుకోవడమే గొప్ప పనిని వివరించారు. ప్రజల ందరి మన్నులను పొందడమే షాపు అభివృద్ధికి నాందిగా



నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి చిన్నోళ్ళ జంగమ్మ యాదయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నాయకులు మాజీ డైరెక్టర్ శంకర్ నాయక్, ఓరుగంటి యాదయ్య గౌడ్, చిక్కుడు గుండాలు, జర్కొని రాజు, మండలి గోపాల్, బొల్లంపల్లి వెంకటేష్, కల్లూరి శివ, అచ్చన దానయ్య పాల్గొన్నారు.

# మండుటెండలో అభాగ్యులకు అన్నదానం



హైదరాబాద్, ఏప్రిల్ 28 (జనంసాక్షి) : భగభగ మండుతున్న ఎండ తీవ్రతకు ఇబ్బందిపడుతూ ఆహారం కోసం అలమటిస్తూ ఫుట్ పాతులమీదనే ఆశ్రయం పొందుతున్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతుల వారిని గుర్తించి స్కై ఫౌండేషన్ సభ్యులు ఆహారాన్ని అందించారు. ఎండ తీవ్రతకు చాల ఇబ్బందులు ఎదురుకొంటున్నారనీ, ప్రభుత్వం చొరవ చేయించి ఈ అభాగ్యులకు ఆశ్రయం కలిపించాలని స్కై ఫౌండేషన్ విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈ 251వ అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు హరీష్ కుమార్, శుభం పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన అక్షయను అభినందించిన నాయకులు



శామీర్ పేట్ (జనంసాక్షి ): తూంకుంట మున్సిపల్ పరిధిలోని ఉప్పర్ పల్లి కి చెందిన ఎడ్ల మహేందర్ రెడ్డి కూతురు ఎడ్ల అక్షయ ఇంటర్ రెండవ సంవత్సరం ఫలితాలలో 988 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్రంలో రెండవ స్థానం సాధించింది.

ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు అక్షయ ఇంటికి వెళ్ళి శాలువాతో సత్కరించి,అభినందించి మన ప్రాంత అమ్మాయి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం మనందరికీ గర్వకారణం అన్నారు. పై చదువులో కోసం సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, ఉమ్మడి శామీర్ పేట్ మండల మాజీ జెడ్పీటిసి పోలోమొల్ల బాలేశ్,ఉప్పర్ పల్లి 2 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురిజాల బాబు ,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మురళి గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఎస్సీ సెల్,కిసాన్ సెల్,మైనార్టీ సెల్,మహిళ కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్,యన్ యస్ యు ఐ అధ్యక్షులు హరిగోపాల్,ధర్మారెడ్డి, జాఫర్,నాగమణి,జగదీష్ గౌడ్,సాయి మనీశ్,మాజీ సర్పంచ్ రామచందర్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శేశాంత్,వార్డుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి,జగన్,గౌతమ్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,బాబు, దయాకర్,మధుసూదన్ రెడ్డి,మల్లేష్ గౌడ్,భూపాల్ రెడ్డి గార్లు,మున్సిపల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మధు రెడ్డి,వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాను,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,వెంకటేష్, సాయి రాం,యన్ యస్ యు ఐ నాయకులు భరత్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా అప్ప రెడ్డి గూడా

## పెద్ద మంగళారం గ్రామాలలో ఇంటింటి ప్రచారం



మొయినాబాద్, ఏప్రిల్ 28(జనం సాక్షి): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకై మద్దతుగా ఆదివారం మొయినాబాద్ మండలంలోని అప్ప రెడ్డి గూడా, పెద్ద మంగళారం గ్రామాలలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి మధుసూదన్ రెడ్డి మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం జిల్లా సీనియర్ నాయకులు గున్నాల గోపాల్రెడ్డి పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి అప్పారెడ్డి గూడ సర్పంచ్ అప్ప రెడ్డి కూడా గ్రామ అధ్యక్షుడు సురేష్ పవర్ జిల్లా కార్యదర్శి శోభ రాజు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజమల్లేష్ పడమటి మోహన్ రెడ్డి దోమ కృష్ణ ప్రతాప్ రెడ్డి శ్రీకాంత్ ఎల్లేష్ గౌడ్ కే రఘు జె వెంకటేష్ రాజేందర్ యువ మోర్చా నాయకులు శివప్రసాద్ వన్నాడ శివకుమార్ చాకలి రాము ఓబిసి మండల అధ్యక్షులు అశోక్ యాదవ్ గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా నిన్న మండలంలోని అండాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల నుంచి దాదాపు 100 మంది కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, సామ నారాయణరెడ్డి మల్లేష్ యాదవ్, మరియు వార్డు సభ్యులు యువకులు పెద్ద ఎత్తున ఉన్నారు.

## గడ్డిఅన్నారం డివిజన్లో ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన మధు యాష్కి గౌడ్

ఎల్బీనగర్, ఏప్రిల్ 28 (జనం సాక్షి ) : పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, గడ్డి అన్నారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో సరస్వతి నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన డివిజన్ ఎన్నికల కార్యాలయాన్ని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ ఆదివారం ప్రారంభించారు. పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడాలని, ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి ఓటును అభ్యర్థించాలని సూచించారు. కార్యక్రమానికి కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఎస్వీ కృష్ణ ప్రసాద్, టీపీసీసీ ప్రతినిధి గజ్జి భాస్కర్ యాదవ్, వజీర్ ప్రకాష్ గౌడ్, తులసి శ్రీనివాస్, సునీల్ బాబు, మహిళా అధ్యక్షులు శశికళ, మాజీ కౌన్సిలర్ ప్రేమ్‌నాథ్ గౌడ్, మేల్లం శ్రీనివాస్, బజాల శ్రీనివాస్, మహేష్, గోవర్ధన్, సేవాదళ్ నాయకులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరిలో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి

### రమావత్ పద్మ శ్రీను నాయక్, అందోజు సత్యం చారి

ఎల్బీనగర్, ఏప్రిల్ 28 (జనం సాక్షి) టిఆర్ఎస్ మల్కాజ్గిరి నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని హస్తినాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రమావత్ పద్మ శ్రీను నాయక్, డివిజన్ అధ్యక్షులు అందోజు సత్యం చారి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాడు డివిజన్ అధ్యక్షులు అందోజు సత్యం చారి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని నిర్మలా నగర్, పార్వతమ్మ ఎంక్లేవ్, టీచర్స్ కాలనీ జయకృష్ణ ఎంక్లేవ్ లలో రాబిడి లక్ష్మారెడ్డి సోదరుడు రాగిడి నరసింహారెడ్డి తో కలిసి ఇంటింటికి తిరుగుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలను అందజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

### కేసీఆర్‌ను ఎన్నికల ప్రచారంలో

## పాల్గొనకుండా చర్యలు తీసుకోవాలి

### ఎలక్షన్ కమిషనరు వికాస్ రాజ్‌కు విశ్వ హిందూ పరిషత్ నాయకులు.. వినతి పత్రం సమర్పణ



ఎల్ బి నగర్ ఏప్రిల్ 28(జనం సాక్షి) : గతం లో హిందువులును బొందుగాళ్ళు అన్నా కే సి ఆర్ ఇప్పుడు భువనగిరి లో అక్షింతలు పులిగొరా కాషాయం జెండా అంటూ హిందూ వులను హేళన చేస్తూ విమార్శలు చేయడం పట్ల విశ్వ హిందు వు పరిషత్ తీవ్రంగా కండించింది. పార్లమెంట్ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ప్రచారం చేయకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎలక్షన్ కమిషన రు వికాసరాజుకు రాష్టవిశ్వ హిందూ పరిషద్ నాయకులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులురావినూతల శశిధర్ మాట్లాడుతూముస్లిం మైనార్టీలను బుజ్జగింపు. సంతుశిటి రాజకీయాలు చేయడం కోసం వారి ఓట్లకోసం హిందూ దేవుళ్లను ఆచారాలను సంప్రదాయం లను కెసిఆర్ వి మర్శించడం ఫ్యాషను అయిందా నీ ఇది మంచి పద్దతి కాదని వారు అన్నారు ఇతర మతస్తులను ఇలానే విమర్శిస్తారా అని వారు ప్రశ్నించారు. కేటీర్ కూడా జై శ్రీ రాం అంటే ఉపాధి లభిస్తాడా కడుపు నిండుతాడా అని విమార్శించారాని అది సరి అయినా పద్ధతి కాదాని శశిధర్ అన్నారు. విరి పై సెంట్రల్ ఎలక్షన్ కమిషనకు పిర్యాదు చేస్తామని వారు పేరుకొన్నారు. రామరాజు తదితరులు పాలుగోన్నారు.

## గల్లి గల్లిలో హెూరెత్తిన గులాబీ ప్రచారం

### కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి ఇంటింటి ప్రచారం.




కాప్రా, ఏప్రిల్ 28 (జనంసాక్షి) : మల్కాజిగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా డా.ఏ.ఎస్ రావు నగర్ డివిజన్ లోని జై జవాన్ కాలనీలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి గారు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కసాం మహిపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, రహీం, శిరీష, మనేమ్మ, పద్మ, శ్రావణ్, రాములు, యాదగిరి, రమా తులసి, మురళి పంతులు, శోబా రాణి, గోలి శ్రీను, చిన్నారావు, కుమార స్వామి మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అరుణ ఉమెన్స్, చిల్డ్రన్ హాస్పిటల్ ని ప్రారంభించిన అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం, ఏప్రిల్ 28 (జనం సాక్షి): హస్తినపురం నాగార్జున కాలనీలో నిర్వాహకులు కృష్ణ యాదవ్ నూతనంగా ఏర్పాటుచేసిన అరుణ ఉమెన్స్, చిల్డ్రన్ హాస్పిటల్ ని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం శ్రీరామలు యాదవ్ మాట్లాడుతూ అరుణ ఉమెన్స్ చిల్డ్రన్ హాస్పిటల్ లో నూతన టెక్నాలజీ తో అన్ని రకాల సదుపాయాలను కల్పించారు అని అన్నారు హాస్పిటల్ కి వచ్చిన ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందిస్తూ తక్కువ ఫీజు తో మెరుగైన వైద్యాన్ని అందించాలని వారు హాస్పిటల్ యజమాన్యాన్ని కోరారు అనంతరం హాస్పిటల్ యజమాన్యానికి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్,



తెలంగాణ దంతోజు శ్రీనివాస్ చారి హాస్పిటల్ యాజమాన్యం ఎడ్ల శ్రీనివాస్ యాదవ్ వైద్యులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ నగర్ ఫేస్ 1 నూతన అధ్యక్షుడిగా శామల బిక్షపతి

కాప్రా, ఏప్రిల్ 28 (జనంసాక్షి) : సోనియాగాంధీ నగర్ ఫేస్1 వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం కాలనీలో ఎన్నికల అధికారి ఎమ్మెస్ చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. మూడు ప్యానలు పోటీ పడగా శమల బిక్షపతి ప్యానల్ అత్యధిక మెజారిటీతో గెలుపొందింది. అధ్యక్షుడిగా శ్యామల బిక్షపతి, ఉపాధ్యక్షులు పారుపల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పలుగుల గోపాల్, కోశాధికారి చింతల వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి కలమంట శ్రీనివాస్ లు గెలుపొందారని ఎన్నికల ఇన్చార్జి తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్యలను అందరి సహకారం తో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ



ఫౌండర్ మల్లేష్ వంశరాజ్, కాలనీ గౌరవ అధ్యక్షులు ఇస్లావత్ హరినాయక్, తాండ్ర యాదగిరి, మైలారం బాల నరసింహ కాలనీ పెద్దలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.